వచ్చే ఫిబ్రవరికాలా అమెరికానుండి లభించే ధాన్యాల సరఫరా విషయం స్పష్టపడలేదు.

అమెరికా సూతనాధ్యక్షుడి వైఖరి ధాన్యాల సరఫరా అధారపడి ఉంటుంది.

కమీషనర్ కార్యాలయం
హైదరాబాద్
మున్సిపల్ కార్పొరేషన్
(సెంట్రల్ స్టేషనరీ శాఖ)
నెం: 446/సిఎస్ ఎస్/68
తేది: 8-10-68

రికాల్ టెండర్ నోటీస్

విషయం: 1968-69 సంవత్సరానికి స్టేషనరీ వస్తువుల సరఫరా గురించి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్-టెండర్.

పమూలాలతో 31-8-1969 అఖరయ్యే గడువుకు స్టేషనరీ వస్తువుల సరఫరాకు సీలు టెండర్లు ఎమ్.సి.హెచ్ కమీషనర్ కు అడ్రసు చేస్తూయాశాఖ్యాలయానికి 16-10-68 మధ్యాహ్నం 1-00 గంటలోపు అందజేయవలెను. పదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3-00 గంటలకు హాజరయ్యే టెండరు దార్ల సమక్షంలో తెరువబడును.

టెండరు వెంట మొత్తం ఖరీదుపై నా టెండరు రేట్లపై నా 2% రేటుకొప్పున ధరావతు చెల్లించిన చలాన్ జతపరుచవలెను. ధరావతుపైకం స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు (సిటీ) బ్రాంచి విత్థర్ గట్టి)లో కమీషనర్ పేర హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బాన్-మున్సిపల్ ఫండ్స్ యొక్క పర్సనల్ డిపాజిట్ అకౌంట్ క్రింద చెల్లించవలెను. ఆమోదించిన టెండరుకు గడువు పూర్తయ్యే వరకు యీ పైకం తిరిగి చెల్లించరు. రేట్లు షెడ్యూల్ లో భాగం చేయకుండావుండవలెను. మరో విధంగా వీటిని పరిశీలించరు.

ఏ కారణం చూపక టెండరు అంగీకరించుట లేదా నిరాకరించుటకు అధికారి హక్కు గలిగియున్నారు;

తక్కువ రేటును మాత్రమే అంగీకరించుటకు అధికారి బాధ్యులుకారు.

నియమిత తేదీన సరఫరాలు చేయనియెడల ప్రతిరోజు అయ్యే ఆలస్యానికి ప్రతిబిల్లుపైన మొత్తం పైకంలో ఒక్కో శాతపరిహారం విధించబడును.

ఇతర వివరాలు, వస్తువుల టెండర్ షెడ్యూల్ ఫారాలు (మూర్తుకూడదు) కాపీ రు: 8/- చెల్లించి ఎంక్వయిరీ కౌంటర్ నుండి 15-10-68 వరకు పనిరోజులైన ఉ: 11-00 నుండి 5-00 గంటల వరకు పొందవచ్చును.

పి. రామ్‌రెడ్డి
డిప్యూటి కమిషనర్
ఎమ్.సి.హెచ్.

అమెరికా, రష్యాల కాలూచివల్ల చిన్న రాజ్యాలకు ప్రమాదం

రస్సెల్ ప్రభృతుల హెచ్చరిక ; నేటి మాస్కో విధానాలు లెనిన్ ఆశయాలకు విరుద్ధమని విమర్శ

లండన్, అక్టోబర్ 9 (ఎ. ఎఫ్. పి)

లోగడ బిస్మార్క్ పాల్పడినటువంటి చర్యలకు పాల్పడుతూ రష్యా నేడు చిన్న చిన్న రాజ్యాలలో శాంతికి ప్రమాదకరంగా పరిణమించినదని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తత్వశాస్త్రవేత్తలు బెర్ట్రాండ్ రస్సెల్, జాన్ పాల్ సార్త్రె ప్రభృతులు హెచ్చరించారు.

అమెరికాతో లాలూచీపడి రష్యా నేడు అనుసరించే చర్యలకు పాల్పడుతున్నదని బెర్ట్రాండ్ రస్సెల్ పత్రికకు వ్రాసిన ఒక లేఖలో వారు విమర్శించారు.

"విప్లవ ప్రతీఘాతక" శక్తులను అణచివేయడమనే పేరిట నేటి సోవియట్ రష్యాను ఆక్రమించినట్లుగానే ఇతర దేశాలలోకూడా రష్యా జోక్యంచేసుకొనే ప్రమాదం కనిపిస్తున్నది. సోవియట్, బల్గేరియా పత్రికల ప్రకటనలను, ఆ ప్రభుత్వాల ప్రకటనలే ఆధారాలని పేర్కొంటూ వారు ఆ ప్రకటనలను ఉదహరించారు.

ప్రముఖ చరిత్రకారుడు హామిల్టన్ డెడిజర్, గడీకళాస్త్రవేత్త స్కేవర్జ్ కూడా ఆ లేఖపై సంతకాలు చేశారు.

యుగోస్లావియాలోని మా సి డో నియా ఆక్రమణకుకూడా అవకాశాలు లేకపోలేదని వారు పేర్కొన్నారు. రష్యా చెకోస్లావేకియా ఆల్బేనియా ప్రకటిస్తున్న ఆందోళనను వారు ఈ సందర్భంలో ఉదహరించారు.

ఎక్కడైతే తాము ఆధిపత్యం చేలాయిస్తున్నారో అక్కడ తాము పాల్పడే ఆక్రమాలను తమ ఉపగ్రహాలలోని మరొకరు బలపరచాలని అమెరికా, రష్యాలు అందికాలానికి వచ్చినట్టు ఆధారాలు కనిపిస్తున్నాయి. అమెరికా రష్యా పాలకులు తమలో తాము ఆ విధంగాను కొన్ని ప్రాంతాలను తమకు తాము వంచుకొని ఆధిపత్యం చెలాయించడం ప్రతిద్వంద్వికి స్వేచ్ఛ స్వాతంత్రాలకూ ప్రమాదకరమేనని వారు హెచ్చరించారు.

ఆధిపత్యాలు చెలాయించుటకై లాలూచీ పడే పరస్పరులలో 1917 లెనిన్ ఖండించిన విషయాన్ని వారు ఉదహరించారు. సోవియట్ వాయకులు తమ విధానాల ద్వారా చర్యల ద్వారా లెనిన్ ఆశయాలకు విరుద్ధంగా వర్తిస్తున్నారు. సోషలిస్ట్ అంతర్జాతీయతకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. తద్వారా సామ్రాజ్యవాదాన్నే పెంచిపోషిస్తున్నారు. కాబట్టి సోవియట్ వాయకత్వం నుండి సోషలిజానికి వాటిల్లిన ప్రమాదాన్ని ఎదుర్కోవాలని సోషలిస్టులకు, కమ్యూనిస్టులకూ ఆ నలుగురు వాయకులు విజ్ఞప్తి చేసారు.

నియంతృత్వంలోమా, ఇతర ప్రాంతాలలోమా హక్కులకు పాల్పడిన వారి తోటి సోవియట్ వాయకత్వం నేడు లాలూచీ పడినది. వారి చర్యలను ప్రతి ఘటించాలని రస్సెల్ ప్రభృతి ప్రముఖులు ఆ లేఖలో పేర్కొన్నారు.

"నియంతృత్వంలో అమెరికా సామ్రాజ్యవాదిఅశక్తిమాలనుకూడా తుంగలో తొక్కి ఖండించిన సోషలిజం సాధనకు అంకితమైన మేము నలుగురు"మూ నేడు బిస్మార్క్ చర్యలను సోవియట్ వాయకుల చర్యలను ఖండిస్తున్నామని వారు నలుగురూ ఆ లేఖలో పేర్కొన్నారు.

జ్యోతిని వెలిగించే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 16వ మహాసభలకు ఇటీవల శ్రీ కోకా మల్లారావు ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం

ఏజంట్లు కావలెను

నెలకు రు: 175/-నుండి 350/-వరకు జీతంపైన లేదా కమీషన్‌పైన ప్రేమైన కాస్మొటిక్స్ ఫ్రాన్ చెన్ కలములు. పాన్ స్టాప్‌లు (నిత్యావసరములు 100 అయిటమ్‌లు) అమ్ముకమునకు పార్టీ/పూర్తి సమయంలో ఏజంట్లు కావలెను ఉచిత నమూనాలు, నిబంధనలకు వ్రాయండి.

VENUS CORPORATION (INDIA)
SADAR BAZAR (ABS), DELHI-6.

నెలకు రు: 300/-
ఆర్జించండి

ప్రతి గ్రామం, పట్టణంలో మా ట్రాన్సిస్టర్ల అమ్మి 40% కమిషన్ పొందండి. వేడే నమూనా ట్రాన్సిస్టర్ మరియు ఎజన్సీ నిబంధనలకు వ్రాయండి

PHILCO INDIA
POST BOX No. 1420
DELHI-6.

హార్నియా తదితర పట్టణాలలో వరద నీరు ప్రవేశం

పూణా, అక్టోబర్ 9 (యు. ఎన్. ఐ)

హార్నియా బర్ సి కమిషనరేట్ పట్టణాలలో నేడు వరద నీరు ప్రవేశించినట్టు అధికారికంగా ఇక్కడకు సమాచారం అందినది

మిగతా ప్రాంతాలలో పరిస్థితి మేరుగుపడినప్పటికీ హార్నియా జిల్లాలో మాత్రం కమ్యూనికేషన్ సౌకర్యాలకు తీవ్రంగా అంతరాయం ఏర్పడింది

మొత్తం వీపారీలో సుమారు 23 మంది మరణించారు.

డార్జిలింగ్ జిల్లాలో మృతుల సంఖ్య 697కు పెరిగింది.

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి ప్రిన్సిపాల్‌గా శ్రీ ఎన్. పి. సేన్

బొంబాయి, అక్టోబర్ 9 (పి. టి. ఐ)

హైదరాబాద్‌లోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కళాశాల ప్రిన్సిపాల్ పదవికి ఫుడ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎన్. పి. సేన్‌ను నియమించారు.

పశ్చిమ మండల సిబ్బంది శిక్షణాలయ సంఘం కార్యదర్శి శ్రీ ఎ.పి. పేర్ వేడి విషయాన్ని ప్రకటించారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాల ఆవశ్యకత వివరణ

న్యూఢిల్లి అక్టోబరు. 9

1968 సెప్టెంబరు 1వ తేదీనాటికి భారతదేశపు జనాభా 52 కోట్ల 60 లక్షలు. ప్రపంచములోని భూ ప్రాంతంలో ఈ దేశపు భూభాగం మాటికి 2. 4 వంతులు మాత్రమే అయినప్పటికీ ఈ దేశంలో జనాభా మట్టుకు ప్రపంచ జనాభాలో మాటికి 14 వంతులున్నది

సంవత్సరానికి 2 5 శాతం చొప్పున జనాభా పెరుగుతున్నది. ప్రతి 1 1/2 సెకండుకు ఒకపిల్ల చొప్పున పుట్టుతున్నారు. సంవత్సరానికి మొత్తం బవ కోట్ల 2 కోట్ల 10లక్షలు. జనాభా సంవత్సరానికి కోటి 80 లక్షలు పెరుగుచున్నది.. ఈ పెటున జనాభా 26 సంవత్సరాలలో 100 కోట్లకు పెరగగలదు

గడచిన 20 సంవత్సరాలలోమా ఈ దేశం ఎంతో అభివృద్ధి సాధించింది. అయితే జనాభా పెరుగుదల మూలంగా ఆర్థికాభివృద్ధి వలన కలుగుతున్న లాభాలు నిరుపయోగ మౌతున్నాయి ఉదాహరణకు, తలసరి లభిస్తున్న ఆహార స్వల్పంగ మాత్రం. అంటే 12, 8 పౌన్సులనుంచి 18 4 పౌన్సులకు మాత్రం పెరిగింది.

వర్షే వదేళ్ళలోమా జనాభాలేటును వెయ్యింటికి 41 నుంచి వెయ్యి టికి 2: కుతగ్గించటమే ప్రభుత్వంప్రారంభించిన కుటుంబ నియంత్రణ కార్యక్రమాల లక్ష్యం.

1, 879 నగరకుటుంబ నియంత్రణ కేంద్రాలకు, 24 366 గ్రామీణ కేంద్రాలకు, కేంద్రాలను ఇప్పటికప్పుడే యేర్పాటుచేశారు, ఇవేగాకుండా 9,129 ఇతర వైద్య సంస్థలు కుటుంబ నియంత్రణ విషయాలలో సలహాలిస్తుంటాయి. గర్భనిరోధక సాధనాలను పంచిపెట్టుతుంటాయి.

గర్భనిరోధానికోసం నిరుపయోగపడుతూనికి ముందుకు వస్తయ్ చేసిన మోహా ప్రాణులు 318 అమోదించారు. వాటిలో 51 పనిచేస్తున్నాయి.

1968 సెప్టెంబర్ 40వ తేదీవరకు సంతాన నిరోధానికి మొత్తం 4 618 760 శస్త్రచికిత్సలు జరుపబడినాయి 2 528. 396 మందికి లూపులు అమర్చడినాయి.

లూప్ అమర్చుటం, సంతానా నిరోధానికి శస్త్రచికిత్స కరపటం, తొడుగులు, దయాఫ్రమ్స్, మరుగు బిళ్ళలు తెలిపటంటి సాంప్రదాయ సిద్ధమైన గర్భ నిరోధక సాధనాలను వాడటం, మొదలైన పద్ధతులతోపాటు సంతాన నిరోధానికి గుర్తింపబడిన అనేక పద్ధతులను అనుసరించటం జరిగుతున్నది, ఉత్తమ పద్ధతులను రూపొందించటానికి పరిశోధనలు జరుగుతున్నాయి.

కుటుంబ నియంత్రణకు సంబంధించి పలహాలను, పరికరాలను ప్రభుత్వం ఉచితంగాను మరుగుపుస్తుంది.

ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్యశాలల వద్ద తొడుగులు (నిరోధ్) ఉచితంగా పంపిణీ చేయబడుతాయి, మూడుతొడుగుల ప్రాకెట్‌ను 6 పైసలకు వాణిజ్య సంస్థలు విక్రయిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలోని దుకాణదారులు 6 పైసలకు 8 తొడుగులను అమ్ముతారు.

సంతానం కలగటానికి అవకాశమున్న 10 కోట్ల 60 లక్షల దంపతులకు కుటుంబ నియంత్రణలో ఉత్సాహం కలుగచేయటానికిగాను వివిధరకాలైన సామూహిక ప్రచార సాధనాలను ఉపయోగించారు అకాశవాణి, టెలివిజన్, వార్తాపత్రికలు, పుస్తకాలు మొదలైనవేకాకుండా స్థానికంగా లభ్యమవుతే ప్రచారసాధనాలనుకూడా ఉపయోగించారు. కుటుంబ నియంత్రణ సాహిత్యాన్ని, వాటి పై తమ అభిప్రాయం తెలియచేయటానికిగాను దేశంలో 25 లక్షలమందికి పరాసరి పంపాలనికూడా తలపెట్టారు.

శిక్షణపొందిన పనివారు (పురుషులు స్త్రీలు. ఇరువురు) సుమారు 1,25,000 మంది కుటుంబనియంత్రణ కార్యక్రమం కింద పని చేస్తున్నారు.

కరంజియాకు విధించిన జులుశిక్షపై సుప్రీంకోర్టులో పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లి, అక్టోబర్ 9 (యు. ఎన్. ఐ)

కోర్టుధిక్కార నేరం కింద తనకు దోషిగా నిర్ణయిస్తూ బొంబాయి హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బిట్జ్ పత్రికల ఎడిటర్ శ్రీ ఆర్. కె. కరంజియా పెట్టుకొన్న పిటిషన్‌ను సుప్రీంకోర్టు నేడు కొట్టివేసినది.

శ్రీ కరంజియా నేరరహితుగా తమను పణ చెప్పుకొన్నారుగాని హైకోర్టు అంగీకరించక రెండు వేల రూపాయల జరిమానా విధించడమేగాక 15 రోజుల జైలు శిక్ష కూడా విధించినది.

జైలు శిక్షను నివారించేందుకు శ్రీ కరంజియా సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసారు.

శ్రీ కరంజియా తరపున శ్రీ ఎమ్.సి. చాగ్లా వాదించారు.

సంపాదకీయంలో వ్యాయవాదాంగాన్ని విమర్శించినందుకుగాను పత్రికా లోకానికి జైలు శిక్ష విధించలేదని శ్రీ చాగ్లా వాదించారు. కింది కోర్టుల జాబితాను అధికారులు మోకాదు మించివ్యవహరించారన్న విషయాన్ని సుప్రీంకోర్టు గమనించాలని శ్రీ చాగ్లా విన్నవించారు.

ఏప్రిల్ 20వ తేదీన "బిట్జ్" పత్రిక సంపాదనీయంలో నాగపూర్ జుడిషియల్ మేజిస్ట్రేట్ దేశముఖ్ తీర్పును విమర్శించారన్నది శ్రీ కరంజియాపై అభియోగం.

తీర్పుపై వ్యాఖ్యానించే హక్కు పత్రికలకున్నదనీ, అందులో తప్పేమీ లేదని శ్రీ చాగ్లా అన్నారు. కోర్టు గౌరవాన్ని కించపరిచేదేమీ ఆ పత్రికలో లేదని, అంతేగాక వ్యాఖ్యానిర్వాహణలో ఆ పత్రిక దోషం చేయలేదనీ కూడా చాగ్లా అన్నారు.

వ్యాయమూర్తి శ్రీ హెగ్డే మేజస్ట్రేట్ తీర్పును విమర్శించారు సంపాదకునికి ప్రచురిస్తే వారెవరో చెప్పవలసిందిగా హైకోర్టు కోరినప్పుడు మీరు తెలియజేయలేదు.

శ్రీ చాగ్లా జర్నలిస్టుగా తనకు సమాచారం అందజేసిన వారెవరో చెప్పకుండా ఉండే హక్కు ఎడిటర్‌కు ఉన్నది. జైళ్లలో పెట్టినప్పటికీ అమెరికాలో నిజేతరులు తమకు సమాచారం అందజేసినవారి పేర్లను బైట పెట్టని అనేక సందర్భాలు ఉన్నాయి.

శ్రీ చాగ్లా ఇలా అన్నారు

నేను శ్రీ కరంజియా కోసం మాట్లాడటంలేదు. పత్రికా స్వాతంత్ర్యాన్ని గురించి మాట్లాడుతున్నాను. పత్రికా స్వాతంత్ర్యానున్న చానిని సుప్రీంకోర్టే రక్షించవలసి ఉన్నది.

న్యాయమూర్తి శ్రీ బచ్వాత్ కరంజియా నేరం చేసాడా లేదా అన్నది ఇప్పుడు తిరగతోడవలసినవిషయంకాదు ఎందుకంటే అతడు ఇదివరకే క్షమాపణ చెప్పుకొని ఉన్నాడు ఆపోతే శిక్ష విషయం శిక్షకు సంబంధించినంత మట్టుకు హైకోర్టు ఉత్తర్వులలో ఈ కోర్టు జోక్యం చేసుకోదు.

స్పెషల్ లీవ్‌పిటిషను, జామీను పిటిషనను కూడా సుప్రీంకోర్టు కొట్టివేసినది.

బిట్జ్ పత్రిక చివరిపేజీలో ఒకపాలి పామెలా టాఫెవ్ బొమ్మవేసి బొమ్మ దిగువన పరోవ్యాఖ్య ప్రచురించారు ఇది అసభ్యకరంగా ఉన్నదని బిట్జ్ ఎడిటర్ పై కేసుపెటారు. నాగపూర్ మేజిస్ట్రేట్ ఒకరు కేసును విచారించి శ్రీ కరంజియా నేరంచేసినట్టు నిర్ధారించారు. అటు తర్వాత బిట్జ్ పత్రికలో "కోణార్క్‌ఖజురాహో" అనే విషయంలో ఎవరిని శిక్షించారు?" అంటూ ఒకవ్యాసం ప్రచురితమైనది

ఈ వ్యాసం కోర్టుధిక్కారం క్రిందికి వస్తుందని శ్రీ అబుల్ ఖైర్ టాజ్ బొంబాయి హైకోర్టు జాబితాకు నాగపూర్ మెజిస్ట్రీ ఫిర్యాదుచేసారు. హైకోర్టు దీనిని విచారించి, న్యాయమూర్తులైన వారందరిపైన వ్యక్తిగతమైన విమర్శలు జరిగాయని భావించినది.

రామరాజ్‌పై విమర్శ చేసిన ఎ. ఐ. సి. సి. సభ్యులకు నోటీసులు

న్యూఢిల్లి అక్టోబర్ 9 (యు. ఎన్. ఐ)

కామరాజ్‌ను ఇటీవల విమర్శించిన ముగ్గురు ఎ. ఐ. సి. సి. సభ్యులకు నంజయిపి నోటీసు జారీ చేయనున్నట్టు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడు తెలిపారు

శ్రీ సుబ్రహ్మణ్యానికి, కామరాజ్‌కు మధ్య పెద్దగా అభిప్రాయభేదాలు ఏమీ లేవనీ అయితే మద్రాసుకు చెందిన ఆ ముగ్గురు ఎ. ఐ. సి. సి. సభ్యులూ దురుసుగా వ్యవహరించి దక్షుడైన చర్యకు పాల్పడినామని అయిన చెప్పారు.

కెనడాకు వెళ్ళదలచిన చెక్ దేశస్తులకు నచ్చచెప్పడానికి యత్నం

న్యూఢిల్లి అక్టోబర్ 9 యు.ఎన్.ఐ

చెకోస్లోవేకియా రాయబార కార్యాలయానికి చెందిన ముగురు అధికారులు నేటి ఉదయం, కెనడా వెళ్ళడానికి నిశ్చయించుకొన్న చెక్ దేశస్తులను కలుసుకొని వదని నచ్చ చెప్పడానికి విఫలయత్నం చేసారు.

అఖరు ప్రయత్నంగా అధికారులు ఈ చర్యకు పూనుకొన్నారు.

మధ్యప్రదేశ్ ప్రభుత్వం నుండి జనసంఘం వైదొలగడంపై నిరయం 24 తేదీకి వాయిదా

న్యూఢిల్లి, అక్టోబరు 9 (యు.ఎన్ ఐ)

మధ్యప్రదేశ్ సంయుక్త విధాయక్ దళ్ నుండి రాష్ట్ర శాఖ కోరినట్టు వైదొలగే విషయమై తుదినిర్ణయాన్ని జన సంఘ కేంద్ర కార్యకత్వం అక్టోబర్ 24వ తేదికి వాయిదా వేసినది.

నిన్నరాత్రి సమావేశ మైనప్పుడు కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యులు స్థానికంగా వివిధ పక్షాలతో తెగతెంపులు చేసుకోవడమే మంచిదని అభిప్రాయపడ్డారు ఐతే తుదినిర్ణయాన్ని వాయిదా వేసారు

పార్లమెంటరీ బోర్డు సభ్యులలో చాలామంది నిన్నరాత్రి ఢిల్లి నుండి వెళ్ళిపోవలసి వచ్చింది.

గ్వాలియర్ రాజమాతను కలుసుకొనేటందుకు గాను బొంబాయికి పంపించిన ప్రతినిధి శ్రీ ఆర్. ఎస్. కాకరే అనుకున్న సమయానికి తిరిగి రాలేకపోయారు.

మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో ఉన్న సంయుక్త సోషలిస్టు పార్టీ ప్రతినిధులను కూడా సంప్రతించడం సుసాధ్యమని కేంద్ర నాయకులు భావించారు

శ్రీ డాంగే, శ్రీ ఎస్ కె పాట్నాయక్, సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షులైన శ్రీ ఎస్ ఎమ్ జోషీని కలుసుకుని అక్టోబర్ 24 వ తేదీలోగా బోర్డుకు పరిస్థితిని నివేదించాలని అదేశించారు

రాష్ట్రశాఖ ఏకగట్టుగా కోరుతున్నప్పటికీ విధాయక దళం నుండి వైదొలగే విషయంలో కొందరపాటు మంచిదికాదని పార్లమెంటరీబోర్డు భావించినట్టు తెలుస్తున్నది.

కాంగ్రెస్ పార్టీ నుండి వైదొలగి మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో చేరినవారు అవినీతిని ప్రోత్సహించారని మధ్యప్రదేశ్ ప్రతినిధులు పార్లమెంటరీ బోర్డుకు తెలియచేశారు.

ప్రకటన

రీడింగ్ రూమ్‌లు లైబ్రరీలు, విద్య సాంస్కృతిక సాంఘిక సంస్థలకు నవోదయా గ్రామాలకు నిర్ణీతఫారంలో దరఖాస్తులు తీసుకొనే ఆఖరు తేదీని 16-10-68 వరకు పొడిగించనైనది.

ఆర్. ఆర్, మహేంద్ర
అడిషనల్ కమీషనర్
ఎమ్. సి. హెచ్ సికింద్రాబాద్

దక్షిణ మధ్యరైల్వే

కాచి, మద్రాసు మైయిల్స్ నెంబర్లు: 9/10 వాడి రాయచూర్ సెక్షన్‌లో పల్వార్ స్టేషన్‌లో 12-28 మరియు 14.03లకు, 16-10-68 నుండి అగుతుంది, అదే తేదీను డి కాచి-మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్ నెంబర్లు; 18/14లు ప్రస్తుతం వల్వార్ స్టేషన్‌లో గల హాల్ట్‌ల రద్దు చేయబడును.

చీఫ్ ఆపరేటింగ్
సూపరింటెండెంట్
సికింద్రాబాద్
పి.యు.బి: 149/68

వేలం ప్రకటన

వరంగల్ ఎమ్. జి. ఎమ్. ఆస్పత్రి ఆవరణలో 31-10-68 తేది మధ్యాహ్నం 3 గంటలకు యీ ఆస్పత్రిలో లభించే ఎక్సారే ఫిలిమ్‌లు ఉపయోగించినవి (12000) బహిరంగ వేలంలో అమ్మబడునని ఇందు మూలమున అభిలాష గలవారందరికి తెల్పనైనది.

వేలం నిబంధనలు దిగువ తెల్పిన ప్రకారం ఉంటాయి.

(1) ప్రతిపాటదారు 200 (రెండు వందల రూపాయలు) వేలం ప్రారంభమునకు పూర్వం వరంగల్ ఎమ్.జి.ఎమ్ ఆస్పత్రి సూపరింటెండెంట్ కార్యాలయంలో చెల్లించవలెను, డిపాజిట్ పైకం తుది పాటదారు విషయంలో మినహా మిగతా డిపాజిటర్లందరికి వేలంపాట పూర్తయిన తర్వాత తిరిగి చెల్లించబడును.

(2) తుది పాటదారు వేలంపాట అయిన వెంటనే పాటమొత్తం చెల్లించి అదేరోజు వస్తువులు తీసుకొని వెళ్ళవలెను. లేనియెడల డిపాజిట్ పైకం నష్టపడవలసి వుంటుంది. పదరు వస్తువులు వరంగల్ ఎమ్.జి.ఎమ్. ఆస్పత్రి సూపరింటెండెంట్ లేదా వారిచే అమోదించిన అధికారి ఉద్దేశ్యాదుపరంగ వస్తువుల అమ్మబడును.

3 తుది పాటను అంగీకరించుటకు లేదా నిరాకరించుటకు వరంగల్ ఎమ్ జి.ఎమ్. ఆస్పత్రి సూపరింటెండెంట్ లేదా వారిచే అమోదం పొందిన అధికారి హక్కు గలిగి వున్నారు.

సూపరింటెండెంట్
ఎమ్ జి.ఎమ్. ఆస్పత్రి, వరంగల్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
టెండర్ నోటీస్

అంటువగరాలో ప్రయివేట్ రవాణా నిర్వాహకులచే పాలు పంపిణీకి సంబంధించి 1968 ఆగస్టు మరియు 1968 సెప్టెంబర్ మాసములలో "డెయిలీ న్యూస్" "ఆంధ్రభూమి" "కృష్ణా పత్రిక"లలో ప్రచురించిన టెండర్ నోటీసు సమర్పించి టెండర్ అంగీకరించుటకు ఆఖరు తేదీని 15-10-1958 వరకు పొడిగించనైనదని ఇందుమూలమున తెల్పనైనది టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3-00 గంటలకు తెరుస్తారు.

ప్లాంట్ మేనేజర్

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

దిగువ తెల్పిన వస్తువుల సరఫరాకు తయారు చేయువారు లేదా వారి అమోదిత ప్రతినిధులు, డిప్లమా మండి అసిస్టెంట్ డైరెక్టర్ (ఉపాధి కల్పనా పథకాలు) ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాద్ వారు సీల్డ్ టెండర్లు కోరుచున్నారు.

టెండర్ నెం: 4254/ఇ ఎస్ ఐ/68 తేదీ: 29-9-1968.

ముద్రణాలయానికి వివిధ రకముల పైపులు, ప్రూఫ్ పుల్లింగ్ మిషన్, లైండింగ్ గిల్లింగ్ మిషన్, నంబరింగ్ మిషన్లు, ఎలక్ట్రిక్ ఎంబోసింగ్ మిషన్ మొదలగునవి మరియు కాటన్ టెస్ట్ లెటర్ ప్రెస్ ఇంకా మొదలగు ముడి వస్తువులు కావలెను.

వస్తువుల స్పెసిఫికేషన్, కావలసిన మొత్తం, సమూనాలు, కొనుటకు నిబంధనలు మొదలుగాగల వివరములు చూసే టెండర్ ఎంక్వయిరీకి టెండర్ షెడ్యూల్ దరఖాస్తు పైన దిగువ తెల్పిన వారి నుండి పొందవచ్చును. టెండర్ షెడ్యూల్ ఖరీదు రు: 2/- దిగువ అకౌంటు పద్దుక్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేదా దాని బ్రాంచిలోను, ప్రభుత్వ ట్రెజరీ మరియు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చెల్లించవలెను. "××1×" ఇండస్ట్రీస్ (బి) కాలేజి ఇండస్ట్రీస్. టెండర్ షెడ్యూల్ క్రింద ఇంటవగరాలో ఉద్యోగ పథకాలు"

టెండర్ డాక్యుమెంట్లకు దరఖాస్తు వెంట ఒరిజినల్ చలాన్ జత పరుచవలెను.

టెండర్లు సీల్డ్ కవరులో వుంచి కవరు పైన "టెండరు పేరుతో ముద్రణాలయానికి పరికరాలు, ముడివస్తువుల సరఫరాకు టెండర్" అని పేర్కొని 4-11-68 తేది మధ్యాహ్నం 3-00 గంటలలోపు ఈ కార్యాలయానికి అందజేయవలెను, టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3-30 కు తెరువబడును. ఏ కారణం చూపక ఏ టెండరయిన పూర్తిగా గాని లేదా కొంతభాగం గాని లేదా పూర్తి టెండర్లు నిరాకరించుటకు దిగువ తెల్పిన వారు హక్కు గలిగి వున్నారు.

అసిస్టెంట్ డైరెక్టర్
ఉపాధి కల్పనా పథకాలు

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ఇంజనీరింగ్ విభాగం

సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
నెం; 572/ ఎస్ ఇ/డిబి/68 తేది; 8-10-68

చిట్ టెండర్ నోటీస్

పనిపేరు	కంట్రాక్టు పైకం	ధరావతు	పనిపూర్తి చేయవలసిన గడువు
1	2	3	4
భాగ్యనగర్‌లో-నాంపల్లి బిడ్డికి రిటెయినింగ్ గోడలు ఎల్రోన్ రోడ్డు నిర్మించుట.	రు; 1,37,600/-	రు; 8440/-	6 నెలలు

5. సీల్డ్ టెండర్లు 28-10-68 మధ్యాహ్నం 3-00 గంటలవరకు ఎమ్. సి. హెచ్. సూపరింటెండింగ్ ఇంజనీర్ చే స్వీకరించి, అదేరోజు సాయంత్రం 4-00గంటలకు తెరువబడును. టెండరుదార్లు ప్రతినిధులు హాజరుకావచ్చు
6. అభిలాషగల టెండరుదార్లకు దరఖాస్తుపైన ఎమ్. సి. హెచ్. సూపరింటెండింగ్ ఇంజనీర్ వారు వివరణాత్మకమైన టెండరునోటీసు షెడ్యూల్స్ స్పెసిఫికేషన్లు ప్లానులు; నెటుకు బిల్లులతో నేరు రు: 15-30లు చెల్లించిన వరపరా చేస్తారు. ఈఖరీదును ఎమ్.సి.హెచ్. కమిషనర్ పేర మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి చలాన్ టెండరు డాక్యుమెంట్ల దరఖాస్తుపైనట జతపరుచవలెను. మనియార్డర్లు, చెక్కులు, బ్యాంక్ డ్రాఫ్టులు అంగీకరించరు
7. ఈ శాఖచే సరఫరా చేసిన నిర్ణీతఫారంలోనే టెండర్లు పంపవలెను. పదరు టెండర్లు సీల్డ్ కవరులోవుంచి పైన "టెండర్" మరియు పైనపేర్కొన్న పనికి టెండరు తెరచే తేదీని పేర్కొనవలెను.
8. పైన పేర్కొన్న టెండరు డాక్యుమెంట్లకు దరఖాస్తులు ఎమ్.సి.హెచ్. సూపరింటెండింగ్ ఇంజనీర్‌కు 21-10-68లోపు అందజేయవలెను. పై తేదీ తర్వాతవచ్చే దరఖాస్తులు పాక్షికంగా పరిశీలించరు. టెండరు డాక్యుమెంట్లు ఎమ్.సి.హెచ్. సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయంలో 17-10-68నుండి అఫీసువేళలో అమ్మబడును.
9. ధరావతుపైకం రు; 8440/- (మూడువేల నాలుగువందల నలుబదిరూపాయలు) టెండరునోటీసులో పేర్కొన్నప్రకారం ఉదేశించిన టెండరుదార్లు చెల్లించి పదరువలాన్ టెండరుకు జతపరుచవలెను. చెక్కులు, రొక్కం తీసుకోరు.
10. తుది పాటదారు 7.9 శాతాలు పూరించనియెడల టెండర్లు పూర్తిగా నిరాకరించబడును.
11. గెలుపొందిన టెండరుదార బిల్లులనుండి ఇతర సెక్యూరిటీ డిపాజిట్ మరియు అడిషనల్ సెక్యూరిటీ డిపాజిట్ క్రింద కంట్రాక్టు మొత్తంనుండి 7 1/2% వసూలుచేయబడును
12. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇంతకుముందు రిజిష్టరు కాని టెండరుదారు నిర్ణీతపైకం చెల్లించి రిజిష్టరు చేయించుకోవలెను.
13. ఏకారణంచూపక ఏ టెండరయిన లేదా అన్ని టెండర్లు నిరాకరించుటకు ఎమ్.సి.హెచ్. సూపరింటెండింగ్ ఇంజనీర్ హక్కుగలిగియున్నారు.
14. టెండరుదార్లు ఇదేవిధమైన పనులనిర్వహణలో తమకుగల పూర్వానుభవాన్ని పేర్కొనవలెను.

సూపరింటెండింగ్ ఇంజనీర్
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కార్యాలయం
శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం వేములవాడ

చిట్ టెండర్ నోటీస్

ఆర్. సి. నెం: ఇ 2-5/65 తేది: 4-10-1968

(1) దిగువ తెల్పిన పనికి నిర్ణీత ఫారములలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం, వేములవాడ, కరీంనగర్ జిల్లా వారు యీ దేవస్థానంలో రిజిష్టరయిన కంట్రాక్టర్లనుండి లేదా పి. డబ్ల్యు. డి. మరియు పంచాయతీరాజ్‌లో రిజిష్టరయిన కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు

రాజేశ్వర్-సికింద్రాబాద్
నేడే చూడండి
ఉదయం 10-30 గంటలకు
ఆ మె ఎవరు?
(తెలుగు)
శాం:బగ్గయ్య, రాజబాబు, రాగతూపణం
జయలలిత, వాడిత్రివైభవా.

తమిళ్-హైదరాబాదు
నేడే చూడండి
ఉదయం 10-30 గంటలకు
శ్రీ శ్రీ శ్రీ
మర్యాద రామన్న
శా:- పద్మశాత్రు రాజబాబు, గిరాంబలి
వగైరా.

జయప్రదమైన 12వ వంయుక్త వారం

ప్రసాద్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్
(ఆఖరి రోజు)
రోజుకి ఆటలు: 2-30, 6-00, 9-30
ఉషా కిరణ్-

6వ సంయుక్త వారం
కడుపుబ్బ నవ్వించే హాస్యంగుల చిత్రం
జి. వి. నిర్మాణ
బ్రహ్మచారి



షమ్మీకపూర్, రాజశ్రీ, ముంతాజ్, పాణ్, రుమల్, మోహన్ చోటి, జానియర్ మహమూద్.
జమరుద్ కల్పన
హైదరాబాద్ కవాడిగూడ
మినర్వా-సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు 3-00, 6-30 9-30
రమేష్-నిజామాబాద్
రాజశ్రీ సర్వర్ సైనిమిక్ కిరణ్

రేపే మధ్యాహ్నం
12-30కు విడుదల
బొంబాయిలో 16 వారాలు విజయవంతంగా నడచిన యీ చిత్రం యీ సంవత్సరపు అత్యుత్తమ చిత్రాలలో ఒకటి చలనచిత్రరంగంలో మీ రెన్నడు గనివిని ఎరుగని మహోజ్జ్వలమన్న వేళాలతోను కడుపుబ్బనవ్వించే హాస్యంతోను నిండి చిత్రం.

నటరాజ్-సికింద్రాబాద్
(మెట్రోకలర్ అండ్ 70 ఎమ్ ఎమ్)
రేపటి నుండి 13 తేదీ ఆదివారం
వరకు రోజూ 4 ఆటలు:
12 30, 3-30 6-30. 9-30
అడ్వాన్స్ బుకింగు:
ఉదయం 11-00 నుండి
1-00 గంట వరకు

AAHAT MAHAL
ఫోన్: 32647
రేపటి నుండి
తెలుగునుండి వచ్చారయిన ఖైదీ గాథ

రోజూ: 3-30, 6-30, 9-30
నేడే ఆఖరు రోజు:
"DESTINATION INNER SPACE" (Color)

అంజలి
రోజూ ఉ: 10-30 ఆట
"అగ్నిబరాటా"
ఎన్. టి. రామారావు, రమణారెడ్డి, రాజశ్రీ
రేట్లు: 0-60, 1-00, 1-40, 1-80

చీరెలు
మరియు
డ్రెస్ మెటీరియల్
అసమానమైన అందమైన వివిధ రకాలలో గలవు
21-10-68 వరకు తగ్గింపు అమ్మకం
తోతారామ్ పాపాలాల్
అబిడ్ రోడ్. హైదరాబాద్ ఫోన్: 45670.
(A.A.)

నవ్యకళామండలి
20 సంవత్సరాల ఉత్సవాల సందర్భంలో
11-10 68 రాత్రి 6 30 గంటలకు
రవీంద్ర భారతి-సికిందరాబాద్ లో
"పరివర్తన" [తెలుగు నాటకం]
(ప్రఖ్యాత శ్రీరామమూర్తి నిర్వహణలో
నటీనటులు: సినీ నటులు: జె. వి. రమణమూర్తి, జి. వి. ఆర్. ప్రసాద్, శ్రీహరిమూర్తి ఎమ్. వి. కె. వి. ప్రహ్లాదరావు శ్రీమతి పద్మావతి
అడ్మిషన్ రేట్లు: రు. 10/-, 5/-, 3/-, 2/
వి. పి. నాట్యసంఘం వారి 21 వ వార్షికోత్సవ కార్యక్రమం
(Kuchi)

విమానాల భద్రతకు ఉపయోగపడే కొత్త పరికరం

లండన్, అక్టోబర్ 9

ఆకాశయానం చేస్తున్న విమానాలకు అత్యవసరమైన విమానాలమధ్య చిత్రపటములు దుగా హెచ్చరికలు చేసే కొత్త ఎలక్ట్రానిక్ పరికరాన్ని లండన్ సమీపంలోని పెన్సిల్ వెనీ నిర్మించినది.

బ్రిటిష్ యూరోపియన్ ఎయిర్ వేస్ కాలూకు 100 విమానాలకు ఈ పరికరాన్ని అమర్చారు. ఇప్పుడు విమానాలు ఉపయోగించుచున్న, విమానాలను నడిపేవి "బ్లాక్ బాక్స్"కు బదులు ఈ కొత్త పరికరాన్ని అమర్చుతారు.

న్యాయశాఖ ఉద్యోగులకు లండన్‌లో శిక్షణ

లండన్, అక్టోబరు 9

లండన్‌లో ఈ నెల 7వ తేదీనుంచి ప్రారంభమయ్యే శిక్షణలో భారత ప్రభుత్వ న్యాయశాఖ ఉద్యోగులు శ్రీమతి వి. ఎస్. రమాదేవి అండూరి గోవిందన్ నంబియార్ పాల్గొంటున్నారు. మొత్తం 17దేశాలప్రతినిధులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు.

బ్రిటన్ విదేశీ అభ్యున్నతిశాఖ ఏర్పాటుచేసే యిట్టి శిక్షణలో ఇది అయిదవది. మొదటి శిక్షణ తరగతులు 1964లో జరిగినవి. శాసనాలను రూపొందించడంతోనూ, అంతర్జాతీయ న్యాయశాస్త్ర వ్యవహారాలలోనూ ఈ తరగతులలో శిక్షణ ఇస్తారు. శాసన పెట్టే శాసనాలూ, ప్రభుత్వ అధికారులు గాలవంటి వాటిని గురించిన ప్రసంగాలు కూడా జరుగుతవి. ఈ కొత్త శిక్షణ డైరెక్టరు శ్రీ ఎస్.పి.ఎస్. జేమిస్.

మంత్రుల పర్యటనలు

కమ్యూనికేషన్సుశాఖ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు అక్టోబరు 16వ హైదరాబాద్ నుండి విమానంలోబయలు దేరి విశాఖపట్నం వెళ్తారు. అక్కడ జాతీయ షిప్పింగ్ బోర్డు సమావేశంలో పాల్గొంటారు. మరునాటిరోజు రాజధానికి తిరిగి వస్తారు.

* * *

వైద్య, ఆరోగ్యశాఖల మంత్రి శ్రీ ఎం. ఇబ్రాహీం అలీ అబ్సారీ అక్టోబరు 14వ హైదరాబాదు నుండి రైలులో బయలుదేరి బొంబాయి వెళారు. అక్కడ అక్టోబరు 16, 17, 18 తేదీలలో జరిగే ఆఖిల భారత వైద్య మండలి సమావేశంలో పాల్గొంటారు. అక్టోబరు 19వ రాజధానికి తిరిగివస్తారు.

* * *

కార్మిక, వాణిజ్య, గనుల శాఖల మంత్రి శ్రీ కె. వి. కాశీనారాయణరెడ్డి అక్టోబరు 12వ హైదరాబాదు నుండి విమానంలో బయలుదేరి న్యూఢిల్లీ వెళారు. మరునటిరోజు సమావేశాలు. అక్టోబరు 15వ భారత సైనిక, నావిక, వైమానిక మండలి 7వ సమావేశంలో పాల్గొంటారు. అక్టోబరు 16వ ఆయన రాజధానికి తిరిగివస్తారు.

భారతీయ మహిళకు ప్రెస్టన్‌లో ఉద్యోగం

లండన్, అక్టోబర్ 9

ఉత్తర ఇంగ్లండ్ ప్రెస్టన్‌లో ఉంటున్న భారతీయ మహిళ శ్రీమతి పైల్లాశగక్ష్మి సంతేమ ఉద్యోగిగా ఆ పట్టణం విద్యాశాఖ నియమించింది. ఈ నియామకంపట్ల ప్రెస్టన్‌లోని పాఠశాలలు హర్షం ప్రకటించినవి.

బొంబాయి చేరువలోని బలీపార్ నుంచి శ్రీమతి పైల్లాశగక్ష్మి బాలుగు సంవత్సరాలక్రితం బ్రిటన్‌కు వచ్చింది. ప్రెస్టన్ పాఠశాలలోని విద్యార్థులలో నూటికి 8 మంది విదేశాలనుంచి వచ్చి బ్రిటన్‌లో స్థిరపడినవారి పిల్లలు. అటువంటి కుటుంబాలతో ముఖ్యంగా పిల్లల తలులతో సంప్రతింపులు జరపడం శ్రీమతి భగత్ చేయవలసిన పని.

ప్రెస్టన్‌లో ఉంటున్న భారతీయ గృహిణులలో చాలా మందికి ఆంగ్లంతో యింతో ఇంగ్లీషు వచ్చు.

బెంగాల్ వరద ప్రాంతాలకు విమానాల ద్వారా ఆహారంసరఫరా

న్యూఢిల్లీ, అక్టోబర్ 9

పశ్చిమబెంగాల్‌లోవరదలమూలంగా బాగా దెబ్బతిన్న ప్రాంతాలలో భారత వైమానిక దళం శాఖలకు విమానాల నుంచి ఆహార పదార్థాల జల్లులు జారవిడవటం జరుగుతున్నది. ఒక్క కాలిమ్ పాంగ్ ప్రాంతంలోనే 16,000 కిలోగ్రాముల ఆహారం ఈ విధంగా విమానాలద్వారా సరఫరా చేశారు. ఈ ప్రాంతంలో వదులలో వరదలు వచ్చి నప్పటినుంచి ఇప్పటివరకు మొత్తం 25000 కిలోగ్రాముల ఆహారం ఈ విధంగా ప్రజలకువిమానాల సహాయంతో అందచేశారు. ఇదిశాక కూచ్ బిహార్ ప్రాంతంలో రవాణా విమానాలద్వారా 18000 కిలోగ్రాముల ఆహారం, వరదనీరు చుట్టుముట్టి ఉన్నవలు గ్రామాలలో పోలిశాఫర్ ద్వారా 28000 కిలోగ్రాముల ఆహారం అందచేయడం జరిగింది.

అగ్రకులాల దౌర్జన్య చర్యల ప్రతిఘటనకు ఫెర్నాండెజ్ విజ్ఞప్తి

హరిజనులపైఅత్యాచారాలపట్లరాష్ట్రప్రభుత్వాలు ఉదాసీనవైఖరి ప్రదర్శిస్తున్నటు విమర్శ

బొంబాయి, అక్టోబర్ 9 (యు ఎన్, ఐ)

హరిజనులపై అగ్రకులాల వారు జరుపుతున్న దౌర్జన్యకాండకు వ్యతిరేకంగా తీవ్రమైన పోరాటం జరపవలసిందనది దేశంలోని యువతీ యువకులకు పార్లమెంటు సభ్యుడు శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ విజ్ఞప్తి చేశారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో హరిజనులపై అత్యాచారాలకు పాల్పడుతున్న సంఘటనలు జరుగుతున్నాయి.

ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని కంచికచర్లలో జరిగిన ఘటనలు జరిగాయి అయితే అటువంటి సంఘటనలను ఏవో మామూలుసంఘటనలుగా రాష్ట్రప్రభుత్వాలు పరిగణిస్తున్నాయి. పలురాష్ట్ర ప్రభుత్వాలు తరచు అవిధమైన వైఖరి తీసుకుంటూ. పేరస్థలను ప్రోత్సహిస్తున్నారని ఫెర్నాండెజ్ నేడు విమర్శించారు.

కంచికచర్లలో ఇటీవలనే ఒక హరిజనుని హత్య చేశారు. అగ్రకులాల వారు జరుపుతున్న ఆ దౌర్జన్యకాండకు వ్యతిరేకంగా పోరాడిన్న బలవత్తరమైన పోరాటం జరపవలసిన సమయం అన్నమైనది. అప్పుడప్పుడుగా పరిగణింపబడుతున్న ఆ హరిజనులమానప్రాణాలకు తమ జీవితాలను బలిచేయడానికి సైతం గాంధేయులూ, లోహియా అనుచరులూ సిద్ధంకావాలి. అగ్రకులాలకు చెందిన రకాపిపాలుల దాడుల నుండి అట్టడుగున పడివున్న కులాల యువకుల రక్షణకు యువతీ యువకులు యావన్మందీ కదలరావాలి: తద్వారా కులాల అంతరాలను నిర్మూలించి అన్ని కులాల యువకుల మధ్య పాన్నిహిత్యం పెంపొందించాలని ఫెర్నాండెజ్ విజ్ఞప్తి చేశారు

డిసెంబర్ నెలలో ఇండియా బ్రిటన్‌ల సంప్రతింపులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 9

రెండు దేశాల మధ్యజరిగే సంప్రతింపుల పద్ధతిలో అవధిశాల మంతనాలు జరపడానికి బ్రిటిష్ ప్రభుత్వము భారత ప్రభుత్వం అంగీకరించింది.

ఇట్టి మంతనాలలో మొదటి వరస సంప్రతింపులు డిసెంబరు మొదటి వారంలో న్యూఢిల్లీలో జరుగుతవి, అంతకుముందే ప్రకటితమయినట్లు, భారత ప్రభుత్వపు ఆహ్వానాన్ని పురస్కరించుకొని బ్రిటన్ విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ మైకేల్ స్టీవర్టు డిసెంబరులో ఇండియాకు రానున్నారు. శ్రీ స్టీవర్టు భారతప్రభుత్వ విదేశ వ్యవహారాల శాఖలో మంత్రి) యీ చర్చలలో పాల్గొంటారు.

నైజీరియాకు బ్రిటిష్ సహకారం

లండన్, అక్టోబర్ 9

నైజీరియాలో నహాయ కార్యక్రమాలను గురించి ఇంటర్ నేషనల్ రెడ్‌క్రాస్ కమిటీతో మంతనాలుజరిపే నిమిత్తం శాసన వేత్త వ్యవహారాల శాఖలో మంత్రి లార్డ్ షెపర్డ్ జేనీవాకు వెళతారు. లార్డ్ షెపర్డ్ (కిందటివారం నైజీరియాకు వెళ్ళినప్పుడు నైజీరియా సమాఖ్య ప్రభుత్వ ప్రతినిధులతోనూ, ఐ.ఆర్.సి. ప్రతినిధి కార్ల్టన్ బిండ్‌తోనూ జరిపిన మంతనాలు పర్యవసానంగా ఇప్పుడు యీ పర్యటని అవసరమయినది.

బ్రిటన్‌లో ఆధునిక క్రీడాస్థలి నిర్మాణం

లండన్, అక్టోబర్ 9

25 వేల పౌండ్ల ఖర్చుతో బ్రిటన్‌లో కొత్త క్రీడాస్థలిని నిర్మించనున్నారు. వ్యాయామక్రీడలకు ఉపయోగపడే అధునిక పరికరాలన్నీ ఈ క్రీడాస్థలిలో ఉంటవి.

"ఫుట్ బాల్ లీగ్ రెవ్యూ" పత్రికలో ప్రచురిస్తున్నారు. సౌథాంప్టన్ ఫుట్ బాల్ క్లబ్ ఈ కొత్త క్రీడాస్థలిలోకి మారుతుంది ఇందులో 60,000 మంది ప్రేక్షకులు కూర్చొనవచ్చు. స్టేడియమ్, తాగుబోతులు, చెన్నపిల్లలు వంటి హూగులున్నీ ఉంటవి. నృత్య మందిరం, ఫలహారశాల ఉంటవి.

స్వర్ణోత్సవాలు సమాప్తి

హైదరాబాద్ అక్టోబర్ 9 యు.ఎన్.ఐ

ఉస్మానియా యూనివర్సిటీ స్వర్ణోత్సవాలు నేటితో ముగిసాయి.

వరద బాధితులకు ఆస్ట్రేలియా గవర్నర్ జనరల్ సానుభూతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 9

శాలింపూర్, డార్జిలింగ్‌లలో భారీ వర్షాలు, వరదల మూలంగా తీవ్ర నష్టాలు జరిగినందుకు సానుభూతి తెలుపుతూ ఆస్ట్రేలియా గవర్నర్ జనరల్ రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్‌కు తంతి పంపారు.

"శాలింపూర్" డార్జిలింగ్‌లలో వరదల మూలంగా అనేక మంది ప్రాణాలుకోల్పోయారని, తీవ్ర నష్టనష్టాలకు గురిఅయినవారని తెలుసుకొని చాలా విచారించాం. మీకు వాతరఫున, ఆస్ట్రేలియా ప్రభుత్వం తరఫున సానుభూతి తెలియ చేస్తున్నాను.

రోడ్డు రవాణా వ్యవహారాలమహాసభలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 9

విజయవాడలో ఈనెల 7వ తేదీన ప్రారంభమైన రోడ్డురవాణా వ్యవహారాలపై రాష్ట్రాలమధ్య సమావేశం నవంబరు 8వ తేదీ వరకు జరుగుతుంది. ఈ సమావేశానికి హాజరయ్యే భారత ప్రతినిధివర్గానికి భారత ప్రభుత్వ రవాణా, పౌరవిమాన వ్యవహారాల మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. ఎస్. ఘూలా నాయకత్వం వహించారు. రోడ్డు రవాణాకు సంబంధించి ప్రస్తుతం అనుసరిస్తున్న పద్ధతులను మార్చవలసిన అవసరంగురించి రోడ్డుపై ఉంచే చిహ్నాలు, గుర్తులు, మొదలైన వాటి విషయంలో కొత్త పద్ధతులు రూపొందించడం గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు.

రాగితీగెల చోరీ

హైదరాబాద్, అక్టోబర్ 9

టెలికమ్యూనికేషన్స్ మార్గాలపై వేసిన రాగితీగెను విజయవాడ-విశాఖపట్టణం 'స్కీ' మార్గంలో ఎలావూరు, గుమ్మడిపూడి మధ్య ప్రాంతంలోనూ, మద్రాసు-కలకత్తా జి.టి. రోడ్ నిమిత్తంలోనూ కత్తిరించి తీసుకుపోయిన ఫలితంగా రైల్వే కంట్రోళ్ళకూ, దూరపు ఉళ్ళమధ్య టెలికమ్యూనికేషన్ సౌకర్యాలకు తీవ్ర అవరోధం యేర్పడినట్లు హైదరాబాద్‌లోని ఆంధ్ర మండల టెలిగ్రాఫ్స్ డైరెక్టర్ తెలియ చేస్తున్నారు.

80 కోట్ల విలువకల ఖనిజాల ఉత్పత్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 9

1968 మార్చి నెలలో దేశమొత్తం మీద ఒక్క గోవా మినహా 27-40 కోట్ల రూపాయల విలువచేసే ఖనిజాలు అంతకుముందు నెలలో 26-50 కోట్ల రూపాయల విలువచేసేఖనిజాలుఉత్పత్తి అయాయి, 1968 సంవత్సరం మొదటి మూడు నెలలలో రూ. 80-4 కోట్ల విలువచేసే ఖనిజాలు ఉత్పత్తిఅయాయి, ఈ ఉత్పత్తి 1967 మొదటి మూడు నెలలలో జరిగిన ఖనిజాల ఉత్పత్తికంటె 22 శాతం ఎక్కువ.

కర్నూలు జిల్లా కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు

(ఆంధ్రభూమి విలేకరి)
కర్నూలు, అక్టోబర్ 9

ఇటీవల కర్నూలుజిల్లాలో జరిగిన కాంగ్రెస్ కమిటీలకు ఈ దిగువ తెలిపిన వక్తులు నిశ్చయంగా ఎన్నిక అయినారని. జిల్లా రిటర్నింగు అధికారి శ్రీ ఎ. చంగల్ రెడ్డి తెలిపారు.

నగర, బ్లాక్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు:-

శ్రీయుతులు: పాలాదిరామయ్య, కర్నూలుపట్టణము, వై. వెంకటరెడ్డి కర్నూలు (గ్రామీణప్రాంతము, హెచ్. వెంకటేశ్వరరావు ఆదోని నగరము, ఆర్. శివరామిరెడ్డి ఆదోని గ్రామీణప్రాంతము టి.వి. యస్. రామయ్య నంద్యాలనగరము, బి. యల్లారెడ్డి నంద్యాల రూరల్ ప్రాంతము, యస్. మహబూబ్ బేగ్ మార్కాపురం నగరము, ఎ. వి. రమణయ్య మార్కాపురం రూరల్ ప్రాంతము, పి. పి. చంద్రశేఖరరావు కొసిగి. కె. రామచంద్రారెడ్డి యమ్మిగనూరు, పి. లింగారెడ్డి ఆలూరు, బి. అంజిరెడ్డి కోయిలకుంట్ల, కె. వేణుగోపాలరెడ్డి కోడుమూరు, పి. వి. సుబ్బారెడ్డి బనగానపల్లి, కొత్త బుర్రుజ వెంకటరెడ్డి దోణాచలము, రామలింగప్ప వెల్దుర్తి. డి. రామలింగారెడ్డి అత్మకూరు, వి. తిమ్మారెడ్డి నందికొట్కూరు, జి.యల్. వెంకటరెడ్డి ఆళ్ళగడ్డ (యం.వి.వగుల్) యం. భాస్కరరెడ్డి గిద్దలూరు.ఎంగోలు వెంకటరెడ్డి యర్రగొండపాలెము మూరిరెడ్డి యం. జే నవారస్పేట, పి. రాఘవరావు పెద్దకొడ.

జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు:-

శ్రీయుతులు: ఆర్. వి. శేషగిరి, యస్. రామలింగయ్య కర్నూలుపట్టణము, అమ్మనబోలు శ్రీనివాస్ జి. శ్యామరావు ఆదోనినగరము, కె. రామనారెడ్డి డి. హనుమారెడ్డి ఆదోని రూరల్ ప్రాంతం, బి. యం. వీరన్న, డి. శోభనయ్య కొసిగి, కె. వి. సత్యనారాయణచెట్టి. యం. పి. నాగప్ప యమ్మిగనూరు. కె. వెంకటరెడ్డి, ఎ. సి. పాపయ్యచౌదరి ఆలూరు, యం. రామకృష్ణారెడ్డి వీర్లపాలాయణరెడ్డి, కర్నూలు (రూరల్ ప్రాంతం) డి. వి. సుబ్బారెడ్డి వై. బాలాయణరెడ్డి, కోయిలకుంట్ల యం. సోమశేఖరరెడ్డి యం. వి. సత్యయ్య కోడుమూరు, జి. రామచంద్రపాలరెడ్డి రామలింగారెడ్డి, నంద్యాల రూరల్ ప్రాంతాలు వై. వీరారెడ్డి జి. వి. కొండారెడ్డి నంద్యాల పట్టణము, గాలి సుబ్బారెడ్డి వి. సీతారామయ్య బనగానపల్లి, యస్. వెంకటరామయ్య జె. పద్మనాభయ్య దోణాచలము కె. వెంకటేశ్వరరెడ్డి, యం. వెంకటశివారుడ్డి, బెల్దుర్తి బి. వెంకట రామిరెడ్డి కె. అక్కిరాజు ఆత్మకూరు ఎ.గంగిరెడ్డి, కె. రామలింగారెడ్డి, నందికొట్కూరు ఈశ్వరరెడ్డి యస్. వి. సుబ్బారెడ్డి ఆళ్ళగడ్డ టి. సుబ్బారెడ్డి వి. రామభూపాలరెడ్డి, గిద్దలూరు, ఎ. పాలకోటారెడ్డి, ఎ. కొండారెడ్డి, యర్రగొండ పాలెము టి. శేషిరెడ్డి మిట్టా వెంకట సుబ్బయ్య శ్రీనివాసపేట వై. రామనారెడ్డి యం. తమ్మారెడ్డి, పత్తికొండ టి. వి. సుబ్బయ్య యల్. రత్నమూనాయుడు మార్కాపురం పౌరుడు దొంతా వెంకట కాశీనారాయణరెడ్డి అల్లు వెంకట సుబ్బారెడ్డి మార్కాపురం రూరల్ ప్రాంతము.

రెండు బిల్లులపై ఉపసంఘాల పరిశీలన

హైదరాబాద్ అక్టోబర్ 9

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం సమర్పించిన ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీలు (సవరణ) బిల్లు, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రణాళిక (విస్తరణ, సవరణ) బిల్లులకు స్థానికపరిశీలన. ప్రజారోగ్యం ఉపసంఘాలుఅక్టోబరు 14వ సాయంత్రం 3 గంటలకు హైదరాబాద్‌లోని శాసన సభా భవనం "అయినీలాలి" లో సమావేశమై పరిశీలిసాయి.

వల్వార్ స్టేషన్‌లో మద్రాస్ మెయిల్ ఆగే ఏర్పాటు

సికిందరాబాద్ అక్టోబరు 9

9 డౌన్, 10 అప్ బొంబాయి-మద్రాస్ మెయిల్ రైళ్లు. దక్షిణ మధ్య రైల్వే వాడి-రాయచూర్ సెక్షన్‌లో గల వల్వార్ స్టేషన్‌లో ఈనెల 15వ తేదీనుండి ఆగుతాయి. ఆ రెండు రైళ్ళు 18.22గంటలకు 14-(8 గంటలకు ఆ స్టేషన్ చేరుతాయి అదే తేదీ నుండి 13 డౌన్ 14 అప్ బొంబాయి మద్రాస్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళు వల్వార్ స్టేషనులో ఆగవు.

నేడే చూడండి నేడే చూడండి
శ్రీ గణేశ్ పిక్చర్స్
బంగారు పిచిక
దర్శకత్వం: బాపు సంగీతం: కె. వి. మహదేవన్
శా: చంద్రమోహన్, విజయనిర్మల, శాంతకుమారి, రామన్నపంతులు, రాజబాబు, పాడి రంగారావు.
సుధాష్-ముషీరాబాద్
రోజూ 2 ఆటలు: 6-30, 9-30.

రీగల్‌లో ఆఖరు 3 ఆటలు

బసంత్ రీగల్
హైదరాబాద్ భైరతాబాద్ హైదరాబాద్
రోజూ 3 ఆటలు:
2-30, 6-00, 9-30 3-00, 6-30, 9-30
శ్రీ దుర్గాకళామందిర్-వరంగల్

నేడే చూడండి! నేడే చూడండి!!
రోజూ 3 ఆటలు: 2-30, 6-00 9-30

ప్రతిమా పిక్చర్స్
నేనే మొనగాణ్ణి
నిర్మాత దర్శకత్వం: ఎస్, డి లాల్
అశోక్ అపూర్వ హీరాడైజ్
దిలాబాద్ లాల్ దర్వాజ సికిందరాబాద్
నవీన్ విజయ్ అంబే పిక్చర్స్ హీరాలేస్
వరంగల్ నిజామాబాద్ ఖమ్మంమెట్ట
—ద్వితీయ—

రేపే మధ్యాహ్నం 12-30 కు విడుదల
హత్యానేపథ్యాన్ని అద్భుతంగా చిత్రీకరించిన అత్యుత్తమ గాథ
శ్రీకృష్ణా ఫిల్మ్స్
"కహీ దిన్ కహీ రాత్"
ఇంటర్‌మీడియట్

విస్వజిత్, నవీన్ విస్వజిత్, హెలెన్ ప్రాణ్ నాదిర
మోహన్ చోటీ జానీవాకర్.

రాయల్ హైదరాబాద్ | లిబర్టీ హైదరాబాద్ | ప్రకాష్ హైదరాబాద్
కృష్ణ హైదరాబాద్ | కల్పన కరీంనగర్ | మనోహర్ సికింద్రాబాద్

రోజుకు నాలుగు ఆటలు 4 ఆటలు: 12.30, 3.30 6.30, 9.30
శ్యామదన్ - గుల్జార్ సంగీతం - బిందర్
ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

ఆఖరు 3 ఆటలు మాత్రమే

సాగర్ - హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30

మనోహర్‌లో ఆఖరు 3 ఆటలు
రామానంద్ సాగర్స్
అంజలి
(ఈనీ నువ్వంటే)
కృష్ణంరాజు మాలాసిన్హా కుమ్‌కుమ్ సుజిత్‌కుమార్, మహమూద్.
ప్యాలెస్ - హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2.45 6.15. 9.30
రీగల్ హైదరాబాద్ | ప్రకాష్ గుల్బర్గా | రఘువీర్ చిత్రమందిర్ పర్భణి
మరియు ఇతర ముఖ్యమైన జిల్లా కేంద్రాలలో
—ఈపూరి సదీ అండ్ బ్రదర్స్ రిలీజ్

బొగోటాలో ప్రధాని ఇందిరాగాంధీకి ఘన స్వాగతం

బొగోటా అక్టోబరు 9 కొలంబియా

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ విన్న ఇక్కడివచ్చారు. పాలెట్ కార్లోస్ లెరాస్ రెస్ట్రిపో ప్రభృతులు ప్రధాని ఇందిరకు స్వాగతమిచ్చారు.

శ్రీమతి ఇందిరాగాంధీ బొగోటాకు ఎయిర్ ఫ్రాన్స్ జెట్ విమానంలో ఇక్కడికి వచ్చారు.

ప్రపంచ శాంతివ్యాప్తి తీర్చిదిద్దే కృషిలో ప్రముఖపాత్ర వహిస్తున్న దేశం భారతదేశం. శ్రీమతి ఇందిరాగాంధీని పాలెట్ రెస్ట్రిపో ఉగ్రవారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పరమార్థాన మిమ "వ్యక్తి భాగ్యం" అనిభావ్యమైనవన్నారు ఈనాటి ఆధునిక పోటీ దేశాతి ప్రజలతో వైవాహిక బంధాలకు కలపిరావానికి ఇండియా సంసిద్ధమని ఆమె అన్నారు

అంతర్జాతీయ శాంతి లక్ష్యసాధనలో మన ఉభయదేశాల లక్ష్యాలు ఒకటేనని ప్రెసిడెంట్ లెరాస్ అన్నారు

రెండు దేశాలు దక్షిణ అమెరికాలో ప్రధాని ఇందిరాగాంధీకి సిమాన్ బోలివార్ విమానాశ్రయంలో వందనం సమర్పించారు.

నూరుక్వింటాళ్ళదిగుబడి ఇచ్చే అలచంద

న్యూఢిల్లీ, అక్టోబరు 9 (యు ఎన్ ఐ)

వేరువిలోనూ, వర్షాధారంలోనూ కూడా పైరు చేయదగిన కొత్త అలచంద రకాన్ని వ్యవసాయ పరిశోధనా సంస్థవారు సృష్టించారు. దాని పేరు- "పూసా దోఫసలి"

పంటగా పెరిగే "పూసా దోఫస్లీ" 18 సెంటిమీటర్ల పొడవుగల అకుపచ్చటి కాయలు కాస్తుంది. హెక్టారులో 15 పార్లు లోస్తే మొత్తం పంటకాలాన్ని దిగుబడినిస్తుంది

కొండ ప్రాంతాలలోనూ సమతల భూములలోనూ దీనిని పండించవచ్చును. అయితే "పూసా దోఫస్లీ"ని వేసవి పైరుగా వేసినప్పుడు నీరు పెట్టాలి

11న సంజీవరెడ్డి నగరానికి రాక

హైదరాబాద్, అక్టోబరు 9 (పి. ఎస్ ఎస్)

లోక్‌సభ స్పీకర్ శ్రీనీలం సంజీవరెడ్డి ఈనెల 11వతేదీ సాయంత్రం 5-45 గంటలకు బెంగుళూరుకు విమానంలో ఇక్కడికివచ్చి హుమాయత్‌నగర్‌లోని తమ కుమార్తె లో ఉంటారు. మర్నాడు సాయంత్రం 4-30 గంటలకు ఆయన ఢిల్లీకి వెళ్ళుతారు.

సోవియట్ ప్రధాని ఫిన్లాండ్ సందర్శన

హెల్సింకై అక్టోబరు 9 (ఎ.పి)

ఫిన్లాండ్ అధ్యక్షుడు కెకొనెన్‌తో చర్చలు జరిపే నిమిత్తం సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ నిన్న ఇక్కడకు వచ్చారు.

బెంగాల్ ఎన్నికల వాయిదా విషయం పరిశీలన

కలకత్తా అక్టోబరు 9 (యు ఎన్ ఐ)

పశ్చిమ బెంగాల్‌లో వరదలవల్ల ఏర్పడిన పరిస్థితి దృష్ట్యా మధ్యంతర ఎన్నికలను వాయిదా వేయవలసి వస్తుందేమోనన్న విషయాన్ని పరిశీలించగలనని ఎన్నికల ప్రధాని శ్రీ ఎస్. ఎస్ ధవన్ వర్మ నేడు ఇక్కడ చెప్పారు

లోగడ నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం వచ్చే నెల 17వ తేదీనపోలింగ్ జరగవలసి ఉన్నది.

గరంలో సారా బీరు ధరల పెరుగుదల

హైదరాబాద్ అక్టోబరు 8 ఎ.ఎన్.ఎస్

సారా, బీరు మొదలైన పానీయాలపై ఎక్సైజ్ డ్యూటీని పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది.

ఫలితంగా సారా, బీరు ధరలు పెరిగాయి.

నేపాల్‌లో 47 మంది రాజకీయ ఖైదీల విడుదలకు ఉత్తర్వు

ఖాట్మాండు అక్టోబరు 9 (యు ఎన్ ఐ)

మరి 47 మంది రాజకీయ ఖైదీలను విడుదలకు నేపాల్ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది

ఆ రాజకీయ ఖైదీలను రాజు మహేంద్ర తమ సింహాసనాన్ని నిన్న మధ్యాహ్నం వదిలారు.

ఇంతకుముందు 17 మందిని రాజు క్షమించారు.

కలకత్తాకు విద్యుచ్ఛక్తి సరఫరా నిలుపుదలకు విధ్వంసక చర్యలు

కలకత్తా అక్టోబరు 9 (పి. టి. ఐ)

దుర్గాపూర్‌కు సుమారు ఐదు మైళ్ళ దూరాన దామోదర్ లోయ కార్పొరేషన్ 132 కిలో వాట్ల గల విద్యుచ్ఛక్తి సబ్‌స్టేషన్ ట్రాన్స్‌మిషన్ వైర్లకు దండిన పేద ఉక్కు స్తంభాన్ని నిన్న రాత్రి రెండు గంటల తరువాత కొందరు "విప్లవకారులు ధ్వంసం చేశా"రని బెంగాల్ రాష్ట్ర విద్యుత్తు బోర్డు ప్రతినిధి చెప్పారు.

దీని ఫలితంగా దుర్గాపూర్, కలకత్తాలకు దామోదర్ లోయ కార్పొరేషన్ నుండి విద్యుచ్ఛక్తి సరఫరా కొంతసేపు ఆగిపోయింది. కలకత్తా నగరంలోని కొన్ని ప్రాంతాలకు సాయంత్రం 2-30 గంటలనుండి ఐదు గంటలవరకు విద్యుచ్ఛక్తి అందనే లేదని ఆయన చెప్పారు

బెంగాల్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగులు కొందరు సెప్టెంబర్ 19వ తేదీన నిరవధిక సమ్మె ప్రారంభించినప్పటినుండి అనేక విధ్వంసాలు జరగడం కలకత్తా నగరాన్ని అంధకారంలో ముంచడానికి సమ్మెనిర్వాహకులు కొందరు వెర్రిప్రయత్నాలు చేస్తున్నారని అయన అన్నారు.

హోజాంగ్ పట్టణంలో కర్ఫ్యూ విధింపు

పోలీస్ కాల్పులలో ఇద్దరి మృతి

షిల్లాంగ్ అక్టోబరు 8 (యుఎన్ ఐ)

నవ్‌గాంగ్ జిల్లాలోని హోజాయ్ పోలీస్ పోస్టుమీద దాడి చేసిన గుంపును చెదరగొట్టడానికి జరిపిన కాల్పులలో ఇద్దరు మరణించారు. ఏడు గుర్తింపబడ్డాయి. తరువాత పట్టణంలోని ఉద్రిక్త పరిస్థితి దృష్ట్యా 24 గంటల కర్ఫ్యూ విధించారు.

అస్సామ్ సరిహద్దులో ఉద్రిక్తత తగ్గింపునకై నాగలాండ్ ఒప్పందం

షిల్లాంగ్, అక్టోబరు 8 (యుఎన్ ఐ)

అస్సామ్ - నాగాలాండ్ సరిహద్దు పొడవునా ఉద్రిక్తత తగ్గించడానికి ఉభయ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల మధ్య ఒప్పందం కుదిరినది.

ఆకాశవాణి

శుక్రవారం
11-10-1968

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్ట్జ్)
62-5 మీ 4800 కిలోహెర్ట్జ్
ఉ: 6-30 నుండి 7-45 వరకు
42.02 మీ 7140 కిలోహెర్ట్జ్
ఉ: 8-00 నుండి 8-30 వరకు
30.66 మీ 9720 కిలోహెర్ట్జ్
మ: 12-30 నుండి 2-00 వరకు
62.50 మీ 4800 కిలోహెర్ట్జ్
సా: 5-55 నుండి రా: 11-40 వరకు
ఉ: 6-30 వందేమాతరం 6-45 భక్తిరంజని: యాదగిరి లక్ష్మీనరసింహ మహాత్మ్యం 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీ మార్గము 7-40 స్వరవల్లరి 7-45 ప్రతిభామాల 7-55 మా కిష్టమైన పాటలు 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 వాద్యగోష్ఠి: లలిత సంగీతాలు 9-00 వాతావరణ మార్పు, ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 తరుణీ మండలి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మార్పు ప్రసార సమాప్తి.

సా: 5-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో కార్యక్రమం: హైదరాబాదు, కడపలకు మాత్రమే 6-25 ముఖ్య ప్రకటనలు 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 విజ్ఞాన వీచిక 7-30 చిత్రసీమ 8-00 యువసాహితి: యువజనుల కార్యక్రమము 8-30 లలిత సంగీతం: సి. విజయలక్ష్మి బృందం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీనుండి రిలే 9-30 విజయవాడ నుండి 10-00 రేడియో సంగీత సమ్మేళనము 11-30 ఆంగ్లములో వార్తలు 11-35 హిందీలో వార్తలు 11-40 జనగణమన, ప్రసార సమాప్తి.

కడప

338.3 మీ (900 కిలోహెర్ట్జ్)
సా: 5-55 నుండి రా: 11-40 వరకు
శనివారములు మాత్రము
సా: 5-55 నుండి రా: 11-10 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోహెర్ట్జ్)
సా: 5-55 నుండి రా: 11-40 వరకు

హైదరాబాద్-బి

288 మీ (1060 కిలోహెర్ట్జ్)
మ: 2-00 వాద్యసంగీతం 2-10 ఉర్దూలో వార్తలు 2-20 సుగంధగీతం 2-30 జి. ఎస్. దరాలేః ఖయాల్ 3-00 ప్రసార సమాప్తి

సా: 8-00 జి. ఎస్ దరాలేః ఖయాల్ 8-30 సుగం సంగీతం 8-45 వాద్యసంగీతం 9-00 చిత్రపటం 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-00 జి. ఎస్. దరాలేః ఖయాల్ 10-30 ఉస్మానియా విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవ కార్యక్రమాలపై సమీక్ష 11-45 జనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ

367.1 మీ (840 కిలోహెర్ట్జ్)

ఉ: 6-00 వందేమాతరం, ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్ష్మవార్తలు 6-50 పాటలు 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీ మార్గము 7-40 వి. సూర్యప్రభ: పయోలిన్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 తరుణీ మండలి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మార్పు, ప్రసార సమాప్తి.

సా: 5-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 పద్యపఠనం 6-30 చిత్రతరంగిణి 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రకటనలు 7-45 మహాత్ముడు-మన పాదురవ్యంగ్య సంగీతం 8-00 యువసాహితి (హైదరాబాద్ నుండి రిలే 8-30 నవతరంగిణి 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి రిలే 9-30 బిందుమాధవి లక్ష్మి 10-00 రేడియో సంగీత సమ్మేళనము 11-30 ఆంగ్లములో వార్తలు 11-35 జనగణమన ప్రసార సమాప్తి.

రేపే ఉదయం 11-00 గంటలకు బ్రహ్మాండమైన విడుదల

"కన్నె ముత్తయిదువ"
"కన్నె" అనగా పెళ్ళికాని అమ్మాయి.
"ముత్తయిదువ" అనగా పెళ్ళయిన ఆవిడ.
"కన్నెముత్తయిదువ" అంటే....ఎవరు?...
ఎవరో తెలుసుకోవాలంటే.....

కౌముది వారి కమనీయ చిత్రం
కలసిన మనసులు
చూడండి!

కమల్ హైదరాబాద్ | రీగల్ హైదరాబాద్ | చిత్రాణి సికింద్రాబాద్
ఆదివారం వరకు రోజూ 4 ఆటలు: 11-00, 3-30, 6-00, 9-30
మరియు లక్ష్మి-వరంగల్ | దివ్యదర్శిని

నవభారత్ ఫిల్మ్స్
రేపే విడుదల
ఉదయం 11-00 గంటల ఆటతో
లక్ష్మీ నివాసం
దర్శకత్వం: జి. విశ్వనాథం
నిర్మాతలు
పి. యస్. ప్రకాశరావు
ఎ. పూర్ణచంద్రరావు



విజయా రిలీజ్

గుమ్మడి కాంతారావు, రాజశ్రీ రామకృష్ణ విజయలలిత రాజబాబు మీనాకుమారి రాజబాల
సాగర్ హైదరాబాద్ | ప్రభాత్ హైదరాబాద్ | అప్సరి హైదరాబాద్ | అలంకార్ సికింద్రాబాద్
ఆదివారం వరకు రోజూ 4 ఆటలు: ఉ: 11-00, 2-30, 6-00: 9-30
రాజరాజేశ్వరి వరంగల్
విజయరిలీజ్

జయప్రదమైన 101వ సంయుక్త రోజు



దీపక్ హైదరాబాద్ | అంజలి సికింద్రాబాద్ | రామా వరంగల్ | శ్రీనివాస్ ఖమ్మం మెట్టు
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9 30

Printed by K. R. Pattabhiram B.A for the Proprietors of the Deccan Chronicle Press 36 Sarojini Devi Road, Secunderabad Managing Editor & Publisher: K. R. Nanda-gopal L.M.E.R. Editor: Gora Sastry.